

# ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర  సంపుటి : 01 । సంచిక : 243 । హైదరాబాద్ 9-12 - 2024  పేజీలు : 4 । వెల రూ.6/-




జమిలీకి జగన్ రెడీ..

## ప్లాన్ ఇదే... !

**అయితే.. అధికారం పోతే ఎలా ఉంటుందో.. ఇప్పుడు ఆయనకు తెలిసి వచ్చింది.**

అధికారంలో ఉన్నప్పుడు ఆ ఎంజాయ్ మెంటు వేరుగా ఉంటుంది. చుట్టూ మందీ మార్బలం, నాయకుల జోరు... హోరు.. వంటివి అధినేతలకు మత్తును కలిగిస్తాయి. దాని నుంచి ఎప్పుడు బయట పడతారంటే.. అధికారం పోయినప్పుడే. ఇప్పుడు వైసీపీ అధినేత జగన్ విషయంలో అదే జరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు.. అందరూ ఎన్నో చెప్పారు. వివరాలు 2లో




## అమరావతికి న్యూ లుక్
## ప్రత్యేక డిజైన్లపై అభిప్రాయ సేకరణ

విజయవాడ:ఏపీ రాజధాని అమరావతిలోని ఏపీ సీఆర్డీఏ భవనం ఎలా ఉండాలనే దానిపై నిర్వహించిన అభిప్రాయ సేకరణకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఆన్‌లైన్ విధానంలో సీఆర్డీఏ వెబ్సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా వారం రోజుల గడువులో 9,756 మంది పాల్గొన్నారు.



## యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులు

యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులుజోధ్‌పూర్: మానవరహిత వైమానిక విమానాల వల్ల పెరుగుతున్న ముప్పును సమర్ధ వంతంగా తిప్పికొట్టి, సరిహద్దుల్లో భద్రతను పెంచేందుకు సమగ్ర డ్రోన్ నిరోధక విభాగాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. వివరాలు 2లో




## వాడి వేడిగా
## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

కర్నూల్ బ్యూరో : జిల్లా పరిషత్ సమావేశ హాల్లో ఆదివారం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వాడివేడిగా కొనసాగుతోంది. గ్రామీణ నీటి సరఫరా-పారిశుద్ధ్యం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, విద్యుత్తు శాఖ తదితర అంశాలపై నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం కొనసాగుతోంది. వివరాలు 2లో

## సోనియాగాంధీ -జార్జి సోరోస్ సంబంధాలపై బీజేపీ సంచలన ఆరోపణ




న్యూఢిల్లీ: కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ సంచలన ఆరోపణలు చేసింది.



## టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు

: ఏపీలో ఈ నెల 5న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఉపఎన్నిక ఫలితాలు రేపు వెలువడనున్నాయి.

వివరాలు 2లో



## బీజాపూర్ జిల్లాలో
## పోలీస్ బేస్ క్యాంప్‌పై మావోయిస్టుల దాడి

ఛత్తీస్‌గఢ్: వరుస ఎన్‌కౌంటర్ల లో సహచరులను కోల్పో తూ తీవ్ర ఆగ్రహంతో ఉన్న మావోయిస్టులు ప్రతి చర్యగా బీజాపూర్ జిల్లా లో పోలీస్ బేస్ క్యాంప్ పై మరో సారి మావోయిస్టులు విరుచుకుపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిపల్లి 2 పోలీస్ క్యాంప్‌పై మావోయిస్టులు దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులు.. మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు భారీగా కొనసాగాయి.

వివరాలు 2లో



## ఢిల్లీ వైపు కొనసాగుతున్న రైతుల నిరసన.. మళ్లీ అడ్డుకుంటున్న పోలీసులు

ఢిల్లీ వైపు కొనసాగుతున్న రైతుల నిరసన.. మళ్లీ అడ్డుకుంటున్న పోలీసులు ఈరోజు కూడా దేశ రాజధాని ఢిల్లీ వైపు రైతుల పాదయాత్ర ప్రారంభమైంది. 101 మంది రైతుల బృందం శంభు సరిహద్దు నుంచి బయలుదేరినప్పుడు, వారు భద్రతా దళాలను ఎదుర్కొన్నారు.



## పులివెందులలో అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి హల్‌చల్

కడప: పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి నెలరోజుల తర్వాత ప్రత్యక్షమయ్యాడు. వైసీపీ సోషల్ మీడియాకు సంబంధించి.. వర్ర రవీందర్ రెడ్డి కేసులో రాఘవరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈనెల12వ తేదీ వరకు అరెస్టు చేయొద్దని ఏపీ హైకోర్టు ఆదేశాలతో పులివెందులలో రాఘవరెడ్డి ప్రత్యక్షమయ్యాడు.

## బీజాపూర్ జిల్లాలో పోలీస్ బేస్ క్యాంప్‌పై మావోయిస్టుల దాడి

ఛత్తీస్‌గడ్:

వరుస ఎన్‌కౌంటర్ల లో సహచరులను కోల్పోతూ తీవ్ర ఆగ్రహంతో ఉన్న మావోయిస్టులు ప్రతి చర్యగా బీజాపూర్ జిల్లా లో పోలీస్ బేస్ క్యాంప్ పై మరో సారి మావోయిస్టులు విరుచుకుపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిపల్లి 2 పోలీస్ క్యాంప్‌పై మావోయిస్టులు దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులు.. మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు భారీగా కొనసాగాయి. రాకెట్ లాంచర్‌లతో మావోయిస్టులు.. క్యాంప్‌పై దాడి చేశారు. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. తోటి జవాన్లు వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. కాగా ఆ రెండు రోజుల వ్యవధిలోనే మరోసారి దాడి చేశారు. ఈ దాడుల వెనుక కేంద్ర కమిటీ అగ్రనాయకుడు హిడ్మా ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో తెలంగాణ ఛత్తీస్‌గడ్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. %కాగా శుక్రవారం (డిసెంబర్ 6వ తేదీ) రాత్రి ఛత్తీసగఢ్.. బీజాపూర్ పామేడు సమీపంలోని జీడిపల్లి సీఆర్‌పీఎఫ్ క్యాంపుపై మావోయిస్టులు దాడి చేశారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్ నాయకుడు మాద్వి హిడ్మా ఆధ్వర్యంలో జరిగినట్లుగా భావిస్తున్నారు. ఈ దాడి దాదాపు 6 గంటల పాటు సాగింది. వందల మంది మావోయిస్టులు పాల్గొన్నట్లుగా తెలుస్తోంది. జీడిపల్లిలో సీఆర్‌పీఎఫ్-228కి చెందిన 2 క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. మొదటిది పూర్తయింది. నిర్మాణంలో ఉన్న రెండో క్యాంపుపై గురువారం అర్ధరాత్రి మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. లేజర్ గైడెడ్ బాంబులైన బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లను (బీజీఎల్స్) వినియోగించారు.

ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ప్రతిగా బలగాలు ప్యారా బాంబులు వేశాయి. కాగా, కాల్పుల సమయంలో బీజాపూర్ జిల్లా కీలక పోలీస్ అధికారులు క్యాంపుల్లోనే ఉన్నట్లు సమాచారం. మరోవైపు క్యాంపు నిర్మాణంలో పని చేస్తున్న కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు, సమీప గ్రామస్థులు భయాందోళన చెందారు. సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌లను మావోయిస్టులు వ్యతిరేకిస్తున్నారని, పీఎల్‌జీఏ వారోత్సవాల నేపథ్యంలోనే దాడికి పాల్పడ్డారని బలగాలు చెబుతున్నాయి. ఈ ఏడాది జనవరి 16న పామేడు సమీపంలోని ధర్మారం క్యాంపుపై వందలమంది దాడికి దిగారు. శుక్రవారం దాడి జరిగిన ప్రదేశం.. జీడిపల్లి క్యాంపునకు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. తెలంగాణ సరిహద్దులోని చర్ల మండలానికి ఇవి 8 నుంచి 14 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.

## పులివెందులలో అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి హల్‌చల్

కడప: పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి నెలరోజుల తర్వాత ప్రత్యక్షమయ్యాడు. వైసీపీ సోషల్ మీడియాకు సంబంధించి.. వర్ర రవీందర్ రెడ్డి కేసులో రాఘవరెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈనెల12వ తేదీ వరకు అరెస్టు చేయొద్దని ఏపీ హైకోర్టు ఆదేశాలతో పులివెందులలో రాఘవరెడ్డి ప్రత్యక్షమయ్యాడు.

సోషల్ మీడియా కేసులో విచారణకు రావాలని రాఘవరెడ్డి ఇంటికి పులివెందుల పోలీసులు వెళ్లిన విషయం తెలిసిందే.నోటీసులు ఇస్తే విచారణకు వస్తానని రాఘవరెడ్డి చెప్పారు. అయితే పులివెందుల పోలీసులు వెనుతిరిగి వెళ్లారు. వర్ర రవీందర్ రెడ్డి కేసులో పవన్ కుమార్ అనే వ్యక్తిని డీఎస్పీ మురళి నాయక్ విచారిస్తున్నారు.

కాగా.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సంబంధించిన కేసులో ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బండి రాఘవరెడ్డి దాఖలు చేసుకున్న ముందుస్తు బెయిల్ పిటిషన్‌ను కడప జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు (4వ అదనపు జిల్లా కోర్టు) కొట్టివేసింది. అప్పటి ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్, అనిత, మంద కృష్ణమాదిగ, షర్మిల తదితరులపై వైసీపీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో అసభ్యకర పోస్టులు పెట్టారు. దీనిపై పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురానికి చెందిన హరి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ వర్రా రవీంద్రరెడ్డి, సజ్జల భార్గవ్‌రెడ్డి మరికొందరిపై పులివెందులలో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. ఇదే కేసులో బండి రాఘవరెడ్డి (ఏ-20) నిందితుడిగా ఉన్నాడు. ఇప్పటికే వర్రాను పోలీసులు అరెస్టు చేశారు.

అతడు ప్రస్తుతం కడప సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్నాడు. తనకు ముందస్తు బెయిల్ కోరుతూ రాఘవరెడ్డి ఎస్సీ, ఎస్టీ కోర్టులో పిటిషన్ వేశాడు. పిటిషన్‌ను న్యాయాధికారి దీనబాబు విచారించారు. అనంతరం ఆయన సెలవుపై వెళ్లడంతో ఇన్‌చార్జిగా జడ్జిగా వచ్చిన వెంకటేశ్వర రావు (మొదటి అదనపు జిల్లా జడ్జి) విచారణ జరిపారు. రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు..

అయితే. ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డికి గతంలో పోలీసులు సర్చ్ వారెంట్ జారీ చేశారు. లింగాల మండలం అంబక పల్లిలో రాఘవరెడ్డి ఇంటికి పులివెందుల పోలీసులు నోటీసులు అంటించారు. ఏ క్షణంలోనైనా ఇంట్లో సోదాలు చేయడానికి అనుమతి తీసుకున్నామని అధికారులు తెలిపారు. వారం రోజుల నుంచి పరారీలో ఉన్న అవినాష్ పీఏ రాఘవరెడ్డి కోసం పోలీసులు వేట మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే వైసీపీ సోషియల్ మీడియా జిల్లా కన్వీనర్ వివేకానంద రెడ్డికి సైతం 41-%ూ% నోటీసులు జారీ చేశారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రమేయం ఉందని ఇప్పటికే కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఆరోపణలు ఎదురుకుంటున్నారు. సోషల్ మీడియా పోస్టుల్లో సైతం అవినాష్ హస్తం ఉందని తెలుస్తుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డి ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా అవినాశ్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు.

పోలీసుల విచారణలో వర్రా రవీందర్ రెడ్డి సోషల్ మీడియా పోస్టుల కేసులో ఇచ్చిన వాంగ్మూలం ఇప్పుడు సంచలనంగా మారింది. వైఎస్ షర్మిల, వైఎస్ విజయమ్మ, వైఎస్ సునీతపై పెట్టిన పోస్టుల వెనుక అసలు కారణం కడప ఎంపీ పీఏ నని తెలుస్తుంది. వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి ఇచ్చిన కంటెంట్ నే తాను సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు వర్రా రవీందర్ రెడ్డి ఇటీవల పోలీసులకు తెలిపారు. పీఏ రాఘవరెడ్డి అరెస్ట్ అయితే మాత్రం ఎంపీ మెడకు మరో ఉచ్చు బిగుసుకోవడం ఖాయమని తెలుస్తుంది.

## టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు

: ఏపీలో ఈ నెల 5న ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఉపఎన్నిక ఫలితాలు రేపు వెలువడనున్నాయి. టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపు కాకినాడ జేఎన్టీయూలో జరిగే టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించారు. 14 రౌండ్స్‌లో 9 టేబుల్స్‌పై అధికారులు ఓట్లను లెక్కించనున్నారు.

టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక బరిలో ఐదుగురు అభ్యర్థులు నిలిచిన విషయం విదితమే.ఈ ఉపఎన్నికలో 16,737 ఓటర్లలో 15,490 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో స్పష్టమైన మెజారిటీ రాకపోతే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

గత ఎన్నికల్లో యూటీఎఫ్ తరపున గెలిచిన షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఈ ఉప ఎన్నికను నిర్వహించారు.

## అమరావతికి న్యూ లుక్ : ప్రత్యేక డిజైన్లపై అభిప్రాయ సేకరణ

విజయవాడ:ఏపీ రాజధాని అమరావతిలోని ఏపీ సీఆర్డీఏ భవనం ఎలా ఉండాలనే దానిపై నిర్వహించిన అభిప్రాయ సేకరణకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఆన్‌లైన్ విధానంలో సీఆర్డీఏ వెబ్సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా వారం రోజుల గడువులో 9,756 మంది పాల్గొన్నారు.

ప్రతిపాదిత డిజైన్‌లలో ఆప్షన్ 4కు అత్యధికంగా 3,354 మంది ఓటు వేసి మద్దతు తెలిపారు. 3,279 ఓట్లతో ఆప్షన్ 10 రెండో స్థానంలో నిలిచింది. డిజైన్లను, ఫలితాలను అధికారులు సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.పనుల పునఃప్రారంభం..రాజధాని మరావతిలో తొలిదశలో ?11,467 కోట్లతో వివిధ నిర్మాణ పనులు పునఃప్రారంభించేందుకు సీఆర్డీయే అథారిటీ ఆమోదం తెలిపింది..?2,498 కోట్లతో కొన్ని ప్రధాన రహదారుల పనుల్ని, ?1,585 కోట్లతో పాలవాగు, కొండవీటి వాగు, గ్రావిటేషన్ కాలువల అభివృద్ధి, మూడు రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టనున్నారు?11,467 కోట్లతో అభివృద్ధి పనులు..అఖిలభారత సర్వీసుల అధికారులు, గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ అధికారులు, నాలుగో తరగతి ఉద్యోగుల నివాస భవనాల్ని ?3,525 కోట్లతో పూర్తిచేయనున్నారు.

%భూ సమీకరణలో భూములిచ్చిన రైతులకు స్థలాలు కేటాయించిన లేఅవుట్‌ల అభివృద్ధి పనుల్ని ?3,859 కోట్లతో కొనసాగిస్తారు. 2019కి ముందున్న టెండర్లు రద్దుచేసి కొత్త ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం ఈ పనులకు మళ్లీ టెండర్లు పిలవనున్నారు. అమరావతిలో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుకు ?984.10 కోట్ల సవరించిన అంచనాలతో కొత్తగా టెండర్లు పిలిచేందుకు అథారిటీ గతంలోనే ఆమోదం తెలిపింది.

సీఆర్డీఏ ఆఫీస్ ఎలా ఉండాలి..ప్రభుత్వ అధికారిక చిహ్నం భవనం ముందు ప్రస్ఫుటంగా కనిపించేలా హుందాగా ఉండే ఒక డిజైన్ను ఆప్షన్ ఒకటిగా, అలాగే ఆధునికత ఉట్టిపడేలా మరో భవనం డిజైన్ను, పచ్చదనంతో భవనం ఉండేలా మరొక డిజైన్ను సీఆర్డీఏ రూపొందించి వెబ్సైట్లో ఉంచింది. వివిధ రకాల డిజైన్లను ప్రజలు వెబ్సైట్లో చూసి వాటికి ఓటింగ్ వేసేలా ఆప్షన్లను పొందుపర్చారు. ఇప్పటి వరకూ ఏపీసీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసు డిజైన్ల పోలింగ్లో 700 మందికి పైగా పాల్గొని తమ ఆప్షన్లను తెలియచేశారు.

## సోనియాగాంధీ-జార్జి సోరోస్ సంబంధాలపై బీజేపీ సంచలన ఆరోపణ

న్యూఢిల్లీ: కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ సంచలన ఆరోపణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ పౌండేషన్ నుంచి ఆర్థిక సాయం పొందే ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌తో సోనియాగాంధీకి సంబంధాలున్నాయని ఆరోపించింది. జమ్మూకశ్మీర్‌ను స్వతంత్ర దేశం చేయాలనే భావజాలంతో ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ పనిచేస్తోందని సామాజిక మాధ్యమంలో 'ఎక్స్'లో బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. దీనిని బట్టి భారతదేశ అంతర్గత వ్యవహారాలు, రాజకీయ సంబంధాలపై విదేశీ సంస్థల ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చని పేర్కొంది.

"సోనియాగాంధీ చైర్మన్‌గా ఉన్న రాజీవ్ గాంధీ ఫౌండేషన్ జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేసింది. భారతదేశ సంస్థలపై విదేశీ నిధుల ప్రభావాన్ని ఇలాంటి అంశాలు అద్దంపడతాయి. రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'లో ఆయనతో కలిసి సోరోస్-ఫండెడ్ ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సలీల్ షెట్టి పాల్గొన్నారు" అని బీజేపీ తెలిపింది.

అదానీపై రాహుల్ గాంధీ ప్రెస్ కాన్ఫరెన్స్‌ను జార్జి సోరోస్ నుంచి నిధులు పొందే ఆర్గనైజ్డ్ క్రైమ్‌అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఓసీసీఆర్‌పీ) సంస్థ లైవ్ టెలికాస్ట్ చేసిందని, దీనిని బట్టే జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్‌కు ఉన్న బలమైన సంబంధం, భారత ఆర్థిక వ్యవస్థను పట్టాలు తప్పించే ప్రమాదకరమైన యోచన అర్థమవుతుందని బీజేపీ ఆరోపించింది. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సైతం జార్జ్ సోరోస్ తమ పాతమిత్రుడని బహిరంగంగానే ఒప్పుకున్నారని గుర్తు చేసింది.

101 మంది రైతుల బృందం శంభు సరిహద్దు నుంచి బయలుదేరినప్పుడు, వారు భద్రతా దళాలను ఎదుర్కొన్నారు. ఆ క్రమంలో రైతులు, భద్రతా దళాల మధ్య పరిస్థితి ఆందోళకరంగా మారింది. రైతుల గుర్తింపు కార్డులు చూపించాలని హర్యానా పోలీసులు కోరారు. 101 మంది రైతులు ఢిల్లీ వెళ్ళేందుకు అభ్యంతరం లేదు. కానీ ఢిల్లీ వెళ్లే రైతులు కాకుండా ఎక్కువమంది వెళ్తున్నారని పేర్కొన్నారు. ఆ క్రమంలో అనేక మంది ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. దీంతో శంభు సరిహద్దు వద్ద పరిస్థితి చాలా ఉద్రిక్తంగా మారిపోయింది.

డిమాండ్లు ఇవేహర్యానా భద్రతా సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్ కారణంగా 16 మంది రైతులు గాయపడ్డారని రైతు నేతలు పేర్కొన్నారు. వారిలో ఒకరు వినికిడి శక్తి కోల్పోయారని అన్నారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణమాఫీ, రైతులకు, రైతు కులీలకు పెన్షన్లు, విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల వంటి డిమాండ్లను రైతులు కోరుతున్నారు. దీంతోపాటు భూసేకరణ చట్టంలో మార్పులు, 2021 లఖిమ్ పూర్ ఖేరి ఘటనలో మృతి చెందిన రైతులకు పరిహారం ఇవ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తమ సమస్యల పరిష్కారానికి చర్చలు ప్రారంభించాలని రైతు నేతలు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు.

కేంద్రం స్పందించదా..

పంజాబ్ భగవంత్ మాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కయ్యిందని ఈ సందర్భంగా రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ అన్నారు. ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ రావాలని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. మరోవైపు కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన నిరసన 300వ రోజుకు చేరింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇంకా చర్చలకు సిద్ధంగా లేదని పంధేర్ వెల్లడించారు. రైతుల నిరసన నేపథ్యంలో శంభు సరిహద్దు, %చీని% 44 వద్ద హర్యానా, పంజాబ్ పోలీసులు అదనపు బలగాలను మోహరించారు.

## వాడి వేడిగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

కర్నూల్ బ్యూరో : జిల్లా పరిషత్ సమావేశ హాల్లో ఆదివారం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వాడివేడిగా కొనసాగుతోంది. గ్రామీణ నీటి సరఫరా-పారిశుద్ధ్యం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, విద్యుత్తు శాఖ తదితర అంశాలపై నిర్వహిస్తున్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం కొనసాగుతోంది. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్ హాజరయ్యారు.ఈ సమావేశానికి పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కురువ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్పర్సన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, కర్నూలు జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులు

యాంటీ డ్రోన్ విభాగంతో శత్రు దుర్భేద్యంగా సరిహద్దులు

జోథ్‌పూర్: మానవరహిత వైమానిక విమానాల వల్ల పెరుగుతున్న ముప్పును సమర్థవంతంగా తిప్పికొట్టి, సరిహద్దుల్లో భద్రతను పెంచేందుకు సమగ్ర డ్రోన్ నిరోధక విభాగాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. రాజస్థాన్‌లోని జోథ్‌పూర్‌లో ఆదివారంనాడు జరిగిన బీఎస్ఎఫ్ 60వ ఫౌండేషన్ పెరేడ్‌లో హోం మంత్రి పాల్గొన్నారు. డ్రోన్ల వల్ల తలెత్తుతున్న ముప్పు, ముఖ్యంగా భారత-పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి డ్లోన్ల అనుమానాస్పద కదిలకలను ప్రధానంగా ఆయన ప్రస్తావిస్తూ, డ్రోన్ల అనుమానాస్పద కదలికలు భద్రతా దళాలకు సవాళ్లు విసురుతున్నందున దీనిని సమర్థవంగా ప్రభుత్వం ఎదుర్కొంటుందని చెప్పారు.

'మహా' అసెంబ్లీ స్పీకర్‌గా రాహుల్ నార్వేకర్ ఏకగ్రీవం

లేజర్‌తో కూడిన యాంట్రీ డ్రోన్ గన్ మౌంటెడ్ మెకానిజం ప్రాథమికంగా మంచి ఫలితాలను ఇచ్చినట్టు అమిత్‌షా తెలిపారు. ఈ మెకానిజం ద్వారా పంజాబ్ సరిహద్దుల్లో ప్రత్యర్థి డ్రోన్ల కదలికలను గుర్తించి, కూల్చివేసిన కేసులు 3 శాతం నుంచి 55 శాతానికి పెరిగాయని చెప్పారు. 2023లో సుమారు 110 డ్రోన్లను మధ్యలోనే అడ్డుకోగా, ఈ ఏడాదిలోనే 260కి పైగా డ్రోన్లను అడ్డుకున్నామని, వీటిల్లో అత్యధికంగా డ్రోన్లు అక్రమంగా ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు ఉద్దేశించినవేనని తెలిపారు.

ప్రత్యర్థి డ్రోన్ల ముప్పు రానున్న రోజుల్లో పెరిగే అవకాశాలున్న దృష్ట్యా డీఆర్‌డీఓ, రక్షణ, పరిశోధన సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్టు అమిత్‌షా తెలిపారు. త్వరలో సమగ్ర 'యాంటీ డ్రోన్ యూనిట్'ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇండియా-బంగ్లాదేశ్, ఇండియా-పాకస్థాన్ సరిహద్దులను శత్రుదుర్భేద్యం చేసేందుకు సమగ్ర సమీకృత నిర్వహణ వ్యవస్థ (సీబీబీఎంఎస్) పురోగతిలో ఉందన్నారు. ఉత్తరాది సరిహద్దు గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న 'వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రాం' (వీవీపీ)ను దేశంలోని అన్ని సరిహద్దు పల్లెలకు విస్తరిస్తామని తెలిపారు. కొత్తగా శిక్షణ తీసుకున్న 13,226 మందిని బీఎస్ఎఫ్‌లోకి తీసుకున్నామని, అదనంగా మరో 4000 మందిని రిక్రూట్ చేసేందుకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.

## జమిలీకి జగన్ రెడీ.. ప్లాన్ ఇదే... !



**అయితే.. అధికారం పోతే ఎలా ఉంటుందో.. ఇప్పుడు ఆయనకు తెలిసి వచ్చింది.**

అధికారంలో ఉన్నప్పుడు ఆ ఎంజాయ్ మెంటు వేరుగా ఉంటుంది. చుట్టూ మందీ మార్బలం, నాయకుల జోరు... హోరు.. వంటివి అధినేతలకు మత్తును కలిగిస్తాయి. దాని నుంచి ఎప్పుడు బయట పడతారంటే.. అధికారం పోయినప్పుడే. ఇప్పుడు వైసీపీ అధినేత జగన్ విషయంలో అదే జరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు.. అందరూ ఎన్నో చెప్పారు. కళ్లముందే.. కదలిపోతున్న పీఠాలు, వెళ్లిపోతున్న నాయకులు కూడా కనిపించారు. కానీ.. జగన్ లైట్ తీసుకున్నారు. టీడీపీలో కలకలం రేపిన యనమల...తోకలు తగిలించి మరీ ! అయితే.. అధికారం పోతే ఎలా ఉంటుందో.. ఇప్పుడు ఆయనకు తెలిసి వచ్చింది. అందుకే.. ఇప్పుడు జగన్ .. ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా? అని ఎదురు చూస్తున్నారు. కేంద్రం ప్రకటించిన జమిలి ఎన్నికలకు మద్దతు పలకడం వెనుక రీజన్ కూడా ఇదే కావడం గమనార్హం. జమిలి ఎన్నికలు వస్తే.. ప్రజలు తననే ఎన్నుకుంటారన్నది జగన్ ధీమా. ఈ క్రమంలోనే ఆయన సంక్రాంతి తర్వాత.. నియోజకవర్గ టూర్, బుధ, గురువారాల్లో నిద్రలు పెట్టుకున్నారు. సోషల్ మీడియా ట్రెండింగ్ వాస్తవానికి జగన్ వ్యూహం పార్టీ పటిష్ఠతకు, నాయకులు, కార్యకర్తలను ఊరడించేందుకు.. పార్టీని బలోపేతం చేసేందుకు కాదు. జమిలి ఎన్నికలకు పార్టీని రెడీ చేయడమేనని అంటున్నారుపరిశీలకులు. ఎందుకంటే.. ఇప్పటి నుంచే ప్రారంభిస్తే తప్ప.. జగన్‌కు నిజంగానే జమిలి వచ్చినా.. విజయం దక్కే అవకాశాలు చాలా వరకు తక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని.. జగన్.. చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారని అంటున్నారు పరిశీలకులు.ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభించే జగన్ పర్యటనలకు.. పూర్తిగా ఎన్నికల నేపథ్యమే ఉంటుందని అంటు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాది కాలంలో పర్యటించాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ లోగా హైకోర్టు లో తమకు అనుకూలంగా తీర్పు వచ్చి.. ప్రధాన ప్రతిపక్ష హోదా కనుక లభిస్తే.. అప్పుడు సభలోకి అడు గులు వేయనున్నారు. లేకపోతే.. అప్పటి వరకు ప్రజల మధ్యే ఉండాలన్న లక్ష్యంతో జగన్ ముందుకు సాగుతున్నారని అంటున్నారు పరిశీలకులు. ఏదేమైనా.. జమలికి సిద్ధమవుతున్న జగన్.. ప్లాన్ బాగానే చేసుకుంటున్నట్టు చెబుతున్నారు.

# 'మోహన్ బాబు : మనోజ్'... మంచు ఫ్యామిలీలోని మంటల్లో నిజమెంత?



ఆ సంగతులు అలా ఉంటే... తాజాగా మోహన్ బాబు, మంచు మనోజ్ లు పరస్పరం దాడులు చేసుకున్నారంటూ ఓ వార్త వైరల్ గా మారింది. గతంలో ఓసారి మంచు విష్ణు – మంచు మనోజ్ ఇద్దరూ ఒకరినొకరు కొట్టుకున్నారంటూ ఓ వీడియో నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. అయితే.. అదేమీ లేదని, ఓ షో కోసమే ఇదంతా చేశామని మనోజ్ చెప్పుకొచ్చారు! ఆ సంగతులు అలా ఉంటే... తాజాగా మోహన్ బాబు, మంచు మనోజ్ లు పరస్పరం దాడులు చేసుకున్నారంటూ ఓ వార్త వైరల్ గా మారింది. %ాశ్రీఖఎఖఅఎబ్వ / ాశీఖవం: 1.01% అవును... మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ లు ఒకరినొకరు దాడులు చేసుకున్నారని.. ఈ సమయంలో మోహన్ బాబు టీమ్ మనోజ్ పై గట్టిగానే దాడి చేసిందని.. వారిద్దరూ '100'కు డయల్ చేశారని.. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారని.. మనోజ్ గాయాలతో స్టేషన్ కి వెళ్లి మరీ ఫిర్యాదు చేశారని కథనాలొస్తున్నాయి! %ూశ్రీంశీ =ఖుం% – టీడీపీలో కలకలం రేపిన యనమల...తోకలు తగిలించి మరీ ! దీంతో... ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది. దీనిపై మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ సంచలన కథనాలు ప్రసారం అవ్వడం మొదలైంది. అయితే... ఈ ప్రచారంలో వాస్తవం లేదని.. ఇదంతా అసత్య ప్రచారమని.. ఆస్తి వ్యవహారంలో మంచు మోహన్ బాబు %–% మనోజ్ లు గొడవపడ్డారనేది.. ఫిర్యాదులు చేసుకున్నారనేది అవాస్తవమని పీఆర్ టీమ్ ఖండించింది. ఈ నేపథ్యంలో గొడవ జరిగిన మాట వాస్తవం అని కొంతమంది... అసత్య ప్రచారం అని ఇంకొంతమంది... మనోజ్ స్టేషన్ కి వెళ్లి ఉంటే మీడియాకు కనిపించేవారని మరికొంతమంది ఈ వ్యవహారంపై స్పందిస్తున్నారు. మరోపక్క.. నిప్పులు లేనిదే పొగ రాదని.. ఆ ఫ్యామిలీ నుంచి ఎవరొకరు మీడియా ముందుకు వచ్చి స్పష్టత ఇస్తే తప్ప క్లారిటీ రాదని అంటున్నారు.

## మంచినీటి పథకాల మరమ్మతు పనులు నాణ్యతతో చేపట్టాలి : మంత్రి టీజీ భరత్

కర్నూలు బ్యూరో : రక్షిత మంచినీటి పథకాల మరమ్మతు పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ నీటి సరఫరా-పారిశుద్ధ్యం,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, విద్యుత్ శాఖ లపై సభ్యులు చర్చించారు..

గ్రామీణ నీటి సరఫరా శాఖ పై చర్చలో భాగంగా నందికొట్కూరు శాసనసభ్యులు సిపిడబ్ల్యుసి మరమ్మతు పనులకు సంబంధించిన టెండర్లపై మాట్లాడిన నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ.. టెండర్లలో 30-40 శాతం తక్కువ చేసి కోట్ చేస్తే మరమ్మతు పనులు ఏ విధంగా నాణ్యతతో చేస్తారని మంత్రి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ప్రశ్నించారు.

20 శాతం తక్కువ చేసి కోట్ చేస్తేనే పనులు నాణ్యతతో ఉండవని, అలాంటిది సుమారు 40 శాతం మేరకు తక్కువ చేస్తే ఏ విధంగా పనులు నాణ్యతతో చేస్తారని అధికారులను ప్రశ్నించారు%ౌ%రెండు నెలల నుంచి ఎమ్మెల్యే ఈ అంశంపై ప్రశ్నిస్తున్నా ఎందుకు చర్య తీసుకోలేదు అని మంత్రి అధికారులను ప్రశ్నించారు.. ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు..



ఆదోని మండలం సంబగల్లు గ్రామంలో మురుగు కాలువలు వెళ్తున్న లైన్ లోనే త్రాగు నీటి పైప్ లైన్ కూడా కలిసి ఉందనే విషయాన్ని ఆదోని ఎమ్మెల్యే లేవనెత్తిన అంశంపై మంత్రి స్పందిస్తూ.. మురుగు కాలువలు వెళ్తున్న లైన్ లోనే త్రాగు నీరు పైప్ లైన్ కూడా కలిసి ఉండడం వల్ల డయేరియా లాంటి అంటువ్యాధులు సోకే అవకాశం ఉందని%ౌ% వచ్చే సమావేశం నాటికి ఈ విషయాన్ని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..ఇలాంటి సమస్యలు ఇంకా ఎక్కడైనా ఉంటే వాటిని గుర్తించి, సరి చేయాలని మంత్రి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు..ప్రజా ప్రతినిధులు చెప్పిన సమస్యలపై వెంటనే స్పందించి అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు..

# ప్రశాంతంగా ముగిసిన వీఆర్వో గ్రేడ్ 2 పరీక్షలు..

### పరీక్షల సరలిని పరిశీలించిన జెసి నిధి మినా

: వీఆర్వో గ్రేడ్ 2 సప్లమెంటరీ అభ్యర్థులకు నిర్వహించిన పరీక్ష నగరంలో ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. నగరంలోని వి ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ పరీక్షకు అభ్యర్థులు ఉత్సాహంగా హాజరయ్యారు.

వీఆర్వో గ్రేడ్ 2 సప్లమెంటరీకి సంబంధించి థియరీ మరియు ప్లాటింగ్ పరీక్షలను ఆదివారం నిర్వహించారు. మొత్తం 634 మంది అభ్యర్థుల హాజరు కావాల్సి ఉండగా 615 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. వి ఆర్ సిద్ధార్థ కళాశాలలో జరుగుతున్న పరీక్ష సరలిని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మినా స్వయంగా పర్యవేక్షించారు.



వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ సర్వీస్ ట్రైనింగ్ అకాడమీ సామర్లకోట జాయింట్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ సిహెచ్ వి ఎస్ ఎన్ కుమార్, ఎక్స్టర్నల్ అబ్జర్వర్ కే శ్రీనివాసరావు జిల్లా సర్వే సహాయక సంచాలకులు టీ త్రివిక్రమ్ రావులు పరిశీలించారు.

ప్రస్తుతం పరీక్షల్లో హాజరైన అభ్యర్థులకు గతంలో 15 రోజులపాటు సర్వే శిక్షణ ఆంధ్రప్రదేశ్ సర్వే ట్రైనింగ్ అకాడమీ సామర్లకోట ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణను తీసుకున్నారు. అభ్యర్థులకు పరీక్ష సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు అధికారులు ఏర్పాటు చేశారు.

## కాకినాడ ఎస్ఈజెడ్ పై చర్చకు రావాలంటూ వైసీపీ నేతలకు సవాల్ విసిరిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ

**కాకినాడ సెజ్ విషయంలో ఎస్వీఎస్ఎన్ వర్మ స్పందన**

వైసీపీ నేతలు రేపు మధ్యాహ్నం ఉప్పాడ బస్టాండ్ సెంటర్ కు రావాలన్న వర్మ

చర్చకు రాకపోతే రైతులకు అన్యాయం చేసింది మీరేనని ఒప్పుకున్నట్టవుతుందని వ్యాఖ్యలు

కాకినాడ ఎస్ఈజెడ్, పోర్టు అంశంపై దమ్ముంటే తనతో బహిరంగ చర్చకు రావాలంటూ పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.

వైసీపీ నేతలు తన సవాల్ స్వీకరించాలని, రేపు మధ్యాహ్నం 3 గంటలకు ఉప్పాడ బస్టాండ్ సెంటర్ కు రావాలని స్పష్టం చేశారు. ఒకవేళ చర్చకు




రాకపోతే... రైతులకు అన్యాయం చేసింది మీరేనని ఒప్పుకున్నట్టేనని వర్మ వ్యాఖ్యానించారు.

కాకినాడ ఎస్ఈజెడ్ ను ఎవరు ప్రారంభించారు... బినామీలు ఎవరు అనేదానిపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. సెజ్ విషయంలో దాడిశెట్టి రాజా, కన్నబాబు, వంగా గీతలకు భయం పట్టుకుందని వర్మ ఎద్దేవా చేశారు.

ఎస్ఈజెడ్ తీసుకువచ్చింది ఎవరో వైసీపీ నేతలు మొదట తెలుసుకోవాలని హితవు పలికారు. రిజిస్ట్రేషన్ భూములకు రూ.160 కోట్లు చెల్లించిన ఘనత చంద్రబాబుది అని వర్మ వెల్లడించారు.

## అనంతపల్లి లో అగ్నిప్రమాదం



### ప్రభుత్వం తరపున నిత్యవసర సరుకులు పంపిణీ

, దేవరపల్లి



నల్లజర్ల మండలం అనంత పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వెలగన దుర్గయ్య అనే వ్యక్తి ఇంట్లో విద్యుత్ షాట్ సర్క్యుట్ కారణం గా ఒక్క సారిగా మంటలు చెలరేగా యి. దీంతో ఇంట్లో ఉన్న తన భార్య క్యాన్సర్ పేషెంట్ ను తీసుకుని బయటకు పురుగులు తీశాడు అప్పటికే తన రేకుల షెడ్డు పూర్తిగా దగ్ధమైంది ఇంట్లో మూడు కాసులు బంగారం కొంత నగదు తో పాటు ఇంట్లో సామాన్లన్నీ కాలి బూడిదయ్యాయి ఈ ఘటనతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరయింది తహశీల్దార్ కృష్ణారావు ఆదేశాల మేరకు స్థానిక వి. ఆర్. ఓ.తమ్మిసెట్టి రామసీత ఆకుటుంభానికి నిత్యావసరాల సరుకులు బట్టలు అందజేశారు.ఫోటో రైట్ అప్/నిత్యావసరాల సరుకులు అందజేస్తున్న. వి ఆర్ ఓ. టి.రామ సీత.

## మహిళపై యువకుడు కత్తితో దాడి

, దేవరపల్లి



గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం

ప్రేమ పేరుతో వేధిస్తున్న వ్యక్తిని తల్లి ప్రశ్నించినందుకు, కత్తితో నరికిన సంఘటన నల్లజర్ల అంబేద్కర్ కాలనీలో స్థానిక కమ్యూనిటీ హాల్ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 1:30 ప్రాంతంలో డ్వాక్రా సి ఎ. గుదే శిరీష భర్త పాపారావు, కుమార్తె పూజిత. మైనర్ బాలికను నల్లజర్ల గ్రామానికి చెందిన గుర్రాల రాజు, ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని, తెలుసుకున్న పూజిత తల్లి శిరీష ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్ వద్ద, మా అమ్మాయిని ఎందుకు వేధిస్తున్నావు అని ప్రశ్నించగా అప్పటికే తన వద్ద ఉంచుకున్న కత్తితో నుదుటిపై శిరీషను నరికాడు, శిరీషను స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్న పోలీసులు**

దేవరపల్లి

**గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఉన్న బుచ్చాలమ్మ చెరువులో వ్యక్తి మృతదేహాన్ని కనుగొన్న నల్లజర్ల పోలీసులు. నల్లజర్ల సిఐ నక్క శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం నల్లజర్ల మండలం తూర్పు చోడవరం గ్రామానికి చెందిన మద్దిపాటి సూరిబాబు. (63)సం"రాజమండ్రి ఓ ఫంక్షన్కు హాజరై తిరిగి ఇంటికి రాకపోవడంతో నల్లజర్ల పరిసర ప్రాంతంలో వెదకగా నల్లజర్ల పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ముత్యాలమ్మ చెరువు గట్టుపై తన మోటార్ సైకిల్ చెప్పులు అక్కడ ఉండడంతో గాలించగా కొంతసేపటికి సూరిబాబు మృతదేహం లభ్యమయింది. బహిర్భూమికి వెళ్లి కాలుజారి పడిపోయినట్లు భావిస్తున్నారు. నల్లజర్ల పోలీసులు, మృతదేహాన్ని పీఎం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.**

## ఫార్మ్కార్నర్స్ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ జెస్సీ బర్నబాస్ ( జెస్సీ బాబు) సతీమణి మమత నీ పరామర్శించిన మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.



చిలకలూరిపేట

ఫార్మ్కార్నర్స్ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ జెస్సీ బర్నబాస్ ( జెస్సీ బాబు) సతీమణి మమత అనారోగ్య నిమిత్తం పట్టణంలోని రాగన్నపాలెం, 27వ వార్డ్ నందు గల వారింటికి వెళ్లి వారిని పరామర్శించిన మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు..

## మానవత్వం చాటకు రూరల్ ఎస్ఐ అనిల్



చిలకలూరిపేట

తూర్పుగోదావరి జిల్లా గొల్లపాలెం గ్రామానికి చెందిన గోపిశెట్టి గోగులమ్మ (భర్త)లక్ష్మణ స్వామి అను ఆమె తన తమ్ముడు ఆరోగ్యం బాగోకపోవడంతో చూడడానికి నరసరావుపేట మీదగా కర్ణాటక వైపు వెళ్ళుచుండగా యూరినల్ కోసం బస్సు దిగగా తిరిగి బస్సు ఎక్కకపోవడంతో ఆమె ఎటు వెళ్ళాలో తెలియక నరసరావుపేట వైపు నుండి చిలకలూరిపేట వైపు నడుచుకుంటూ వస్తూ ఉండగా మార్గమధ్యంలో కోమటనేనివారి పాలెం లో ఉండగా అక్కడ ఉన్న వారు చూసి రాత్రి 11.00 గంటల సమయంలో 100 డైల్ కు కాల్ చేసి సమాచారం చెప్పగా అంతట తక్షణమే చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ న జి .అనిల్ కుమార్ స్పందించి ఆమె వద్దకు వెళ్లి ఆమెను తనకు సంబంధించిన వివరాలు అడుగుగా ఆమె సరిగా చెప్పకపోవడంతో ఆమెను చిలకలూరిపేట పట్టణంలోని సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమం నందు తీసుకుని వచ్చి చేర్పించి ఆమె ద్వారా ఆమె గ్రామాన్ని తెలుసుకుని అక్కడ ఉన్న పోలీస్ వారికి సమాచారం ఇచ్చి వారి ద్వారా వారి యొక్క కుమారుడి అడ్రస్ కనుక్కొని వారికి సమాచారం తెలియజేయగా ఆమె కుమారుడైనవారు వీర వెంకట సత్యనారాయణ కు సమాచారం అందిన తరువాత ఈరోజు అతను చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ కి రాగా వాళ్ళ అమ్మ ని సదరు వ్యక్తికి అప్పగించడం జరిగినది.

## చురుగ్గా టిడిపి సభ్యత్వ నమోదు చేపట్టాలి



మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్

నక్కపల్లి:

టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ చురుగ్గా చేపట్టాలని

మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన స్థానికరాజీవ్ నగర్ కాలనీలో చేపట్టిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అధి సంఖ్యలో పార్టీ సభ్యత్వాలు నమోదు చేయాలని టిడిపి శ్రేణులకు వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, ఆ పార్టీ నాయకులు అడ్డూరి శ్రీను,కొప్పిశెట్టి వీరబాబు,దేవరపు లోవరాజు,నడిగట్ల అప్పన్న, అడ్డూరి చిన్న, దవరసింగ్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కృష్ణాజిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్లు సానుకూలంగా స్పందించాలి...

### -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజ్ఞప్తి...

కృష్ణా జిల్లా:

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ విసి %డ% ఎండి జి.వీరపాండ్యన్ కృష్ణా జిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలు పై ఉభయగోదావరి జిల్లాలు, బాపట్ల జిల్లా కలెక్ట ర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని రైస్ మిల్లర్లు ద్వారా 10,200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కృష్ణా జిల్లా రైతులు నుండి కొనుగోలు చెసి జిల్లాకు తీసుకురావడం జరిగిందని, మరికొంత ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లతో మాట్లాడతానని సివిల్ సప్లైస్ విసి %డ% ఎండి తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా రైస్ మిల్లర్స్ యాజమాన్యాలతో సమావేశమై వాతావరణంలో ప్రతికూల మార్పులు కారణంగా కృష్ణాజిల్లా రైతులు నుండి ధాన్యమును కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి ప్రతి రైస్ మిల్ నుండి వాహనములను, గన్ని బ్యాగ్ లను, హామాలీలను కృష్ణ జిల్లాకు పంపించి కొనుగోలు చేయాలని కోరారు. కృష్ణాజిల్లాలో ఒక్కోసారిగా పంట కోతలతో పెద్ద మొత్తంలో దాన్యం పోగుబడిన కారణంగా ఇటువంటి పరిస్థితులు తలెత్తడం జరిగిందని, మన జిల్లాలోని రైస్ మిల్లర్స్ యాజమాన్యాలు సహృదయంతో అర్థం చేసుకుని కృష్ణా జిల్లా రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.పశ్చిమగోదావరి జిల్లాలో 31,152 మంది రైతుల నుండి ఇప్పటివరకు 2,02,800 మెట్టుకు టన్నుల ధాన్యాన్ని



కొనుగోలు చేయడం జరిగిందని, వీటి నిమిత్తం రూ.454 కోట్లు రైతులు ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తెలియజేసిన విధంగా 48 గంటల లోపుగానే ధాన్యం అమ్మిన రైతులకు బ్యాంకుల ఖాతాలలో నగదు జమ అవుతుందని ఈ సంద ర్భంగా తెలిపారు.ఈ సమావే శంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, ఏ ఎస్ ఓ శివశంకర్, పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, కార్యదర్శి కొత్త శ్రీనివాస్, పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు,

## పేట ప్రజల దాహార్తిని తీర్చే లక్ష్యంతో ఎన్టీఆర్ సుజల స్రవంతిని ప్రారంభిస్తున్నాము. ప్రత్తిపాటి పుల్లారావు.


చిలకలూరిపేట

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని అందించినప్పుడే వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందనే ఎన్టీఆర్ సుజల ప్లాంట్లను ప్రారంభిస్తున్నామని మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలోని పురుషోత్తమపట్నం ప్రజల దాహార్తిని తీర్చటానికి ఎన్టీఆర్ సుజల స్రవంతిని మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడంజరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ,ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా సురక్షిత మంచి నీటిని పట్టణ ప్రజానీకానికి అందించబోతున్నామని శివారు ప్రాంతాలతో సహా అందరికీ శు ద్ధిచేసిన మంచినీళ్లను అందించబోతున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో స్థానిక అవినీతి మంత్రి నిర్వాకాల కారణంగా నిలిచి పోయిన పథకాన్ని తాము మరలా ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని వారు తెలిపారు. చిలకలూరిపేట ప్రజల దాహార్తి తీర్చేలా సురక్షిత, మినరల్ వాటర్ అందించే ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా 2 రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ ను అందజేస్తున్నమని వారు తెలిపారు. పట్టణపరిధిలో శివారు ప్రాంత ప్రజలకు సైతం మినరల్ వాటర్ ను సరఫరా చేయడమే లక్ష్యంగా ఈ ప్లాంట్ ప్రారంభించామని తెలిపారు. గత ప్రభుత్వం అలసత్వం, వేరేవాళ్లకు పేరు రాకూడదన్న కుళ్లు రాజకీయం కారణంగానే చెరువు వద్ద వున్న ఎన్టీఆర్ ప్లాంట్ మూతపడిందని వారు తన ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజలు ఎలా పోయినా నాకేంటి అనేరీతిలో ఎన్నికలకు ఆర్నెల్ల ముందే ఈ నియోజకవర్గాన్ని వదిలేసి వెళ్లిపోయిన మాజీ మంత్రి మరలా ఏ మొహం పెట్టుకుని ఇక్కడకు వస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.ప్రజలు ప్రతిసారి మోసపోరని,ఒక్కసారి మీకు ఓటేసినందుకు ఈ నియోజకవర్గ ప్రజలకు తగిన గుణపాఠం నేర్పిన



మిమ్మల్ని ఎప్పటికీ ప్రజలు క్షమించరని వారు తెలిపారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సీ.ఎం చంద్రబాబు నాయుడు గారు ప్రజల దాహార్తిని గమనించి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని అందించినప్పుడే వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందనే లక్ష్యంతో ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్లను నాడు ఆవిష్కరణ చేశారన్నారు. త్వరలో ఈ పథకం పూర్తి స్థాయిలో పునః ప్రారంభిస్తున్నామని, ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని సురక్షిత నీటిని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజరామేష్,అచ్చుకోల విజయ భాస్కర్, తోట బ్రహ్మస్వాములు, మిరియాల రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా బలగాలకు తృటిలో తప్పిన ముప్పు



**ఛత్తీస్‌గఢ్, డిసెంబర్ 08: ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. బీజాపూర్ జిల్లాలో.. భద్రతా బలగాలే లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన 5 కేజీల ఐఈడీ బాంబ్‌ను మావోయిస్టులు అమర్చారు. ఈ విషయాన్ని భద్రతా దళాలు ఆదివారం గుర్తించాయి. ఆ క్రమంలో ఆ బాంబును అక్కడికక్కడే బలగాలు నిర్వీర్యం చేశాయి. టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోకూరు పటేల్‌పర సమీపంలో కొండ కింద ఐఈడీని మావోయిస్టులు అమర్చారని పోలీసులు ఉన్నతాధికారులు ధృవీకరించారు.**

**మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, తెలంగాణ సరిహద్దుల్లో డిసెంబర్ 1వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. ఈ నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టులు రెచ్చిపోయారు. అందులోభాగంగా పోలీస్ ఇన్ ఫార్మర్ల నేపంతో పలువురుని ఇప్పటికే హతమార్చారు. గత వారం రోజులుగా నక్సల్స్ చేతిలో ఇలా హతులైన వారి సంఖ్య ... ఐదుకు చేరింది.**

## ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం... ఏపీకి వర్షసూచన తూర్పు హిందూ మహాసముద్రాన్ని ఆనుకుని బంగాళాఖాతంలో అల్పపీడనం




రాగల 24 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా పయనం

మరింత బలపడుతుందున్న ఐఎండీ అమరావతి విభాగం

రాయలసీమలో రెండ్రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న ఏపీఎస్డీఎంఏతూర్పు హిందూ మహాసముద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) రాష్ట్రానికి వర్ష సూచన చేసింది. ఈ నెల 11, 12 తేదీల్లో రాయలసీమలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మరి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది. రేపు (డిసెంబరు 9) రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది.కాగా, రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనించి మరింత బలపడుతుందని ఐఎండీ అమరావతి విభాగం వెల్లడించింది. ఇది బుధవారం నాటికి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని తెలిపింది. ప్రస్తుతం అల్పపీడన ప్రాంతానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వివరించింది.